# నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

## ములుగు జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం 5 నవంబర్ 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు : 12
SUNDAY, NOVEMBER 5, 2023 | PAGES


- ఆ పార్టీని నమ్మితే కర్ణాటక కష్టాలు మొదలవుతాయి
- మోసపూరిత హామీలకు కేరాఫ్ అడ్రస్ 'హస్తం'
- గిరిజన యూనివర్సిటీ ఏర్పాటులో బీజేపీ అలసత్వం
- రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్
- నాగజ్యోతి గెలుపు ఖాయం
- మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత
- గోవిందరావుపేటలో బంజారాల ఆత్మీయ సమ్మేళనం

12లో

# బంజారాలకు కాంగ్రెస్ చేసింది శూన్యం



గోవిందరావుపేట మండలకేంద్రంలో నిర్వహించిన బంజారాల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్

# రైతుల పాలిట కాంగ్రెస్ కాళరాత్రులు

'హస్తం' హయాంలో అన్నదాతల మృత్యుఘోష



- రాత్రి విద్యుత్‌తో వందలాది మంది రైతుల మృత్యువాత
- ఇప్పటికీ అల్లాడుతున్న బాధిత కుటుంబాలు
- పెద్దదిక్కును కోల్పోయి రోడ్డునపడ్డ దారుణాలు

- ఉమ్మడి జిల్లాలో ఒక్క కరెంటు కాటుకు 142 మంది బలి
- పాముకాట్ల చావులకు లెక్కేలేదు..
- ఇప్పటి పరిస్థితి ఉంటే తమవాళ్లు బతికి ఉంటుండె అంటున్న కుటుంబీకులు
- వ్యవసాయ రంగ ప్రగతిని మార్చిన ఉచిత కరెంటు
- కరువును దూరం చేసిన విప్లవాత్మక మార్పు
- కాంగ్రెస్ పాలనలో రైతు'బలి'.. బీఆర్ఎస్ పాలనలో బాహుబలి

- మధ్య పేజీలో

'నా భర్త రాత్రింబవళ్లు ఎవుసం కోసం కష్టపడేటోడు.. 2011ల నీళ్లు తక్కువున్న యని వరి వేయక యాసంగి పంట కింద మక్క ఏసినం.. అప్పుడు కరెంటు సక్కగ ఉండకపోవు. రోజూ నా భర్త రాత్రి పూట బాయి కాడికి పోయి మోటరు పెట్టేటోడు. మార్చి 17న కరెంటు షాక్‌తోని సచ్చిపోయిండు.. ఇప్పటిలెక్క ఉంటే బతికిఉండేటోడు.. అప్పటి కాంగ్రెస్ సర్కారే నా భర్తను పొట్టనబెట్టుకున్నది..' అని ఎల్కతుర్తికి చెందిన కంబాల తిరుమల కన్నీళ్లు పెట్టుకున్నది. కాంగ్రెస్ పాలనలో 'చీకటి రోజుల'ను గుర్తుచేసుకుంటూ బోరున ఏడ్చింది. నాడు వ్యవసాయానికి 4 నుంచి 6 గంటలు అది కూడా రాత్రిపూటే ఇవ్వడంతో చీకటిలో పొలాల కాడికి పోయి వందల సంఖ్యలో రైతులు కరెంటు, పాము కాటుకు బలయ్యారు. నాడు ఇంటి పెద్దదిక్కులను కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాలు ఇప్పటికీ తేరుకోలేదు. కాంగ్రెస్ హయాంలో ఉమ్మడి జిల్లా పరిధిలో పదేళ్ల కాలంలో 142మంది విద్యుదాఘాతంతో చనిపోగా, పాముకాట్లతో అనేకమంది మృత్యువాత పడ్డ విషాదం ఇప్పటికీ మాసిపోలేదు.

- హనుమకొండ సబర్బన్, నవంబర్ 4

## కేసీఆర్ అచ్చినంకనే మంచిగున్నది

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 4(నమస్తే తెలంగాణ) : కేసీఆర్ సారు అచ్చినంకనే కరెంటు మంచిగుంటాంది. ఆనాడు కరెంటు కోసం అరిగోసపడ్డం. గొర్లవీడు ఊరు చివరికి మోరంచ దగ్గర మాకు ఎకరంన్నర భూమి ఉన్నది. మోరంచలో మోటార్లు పెట్టి ఎవుసం చేసుకునేటోళ్లం. మోరంచలో ఆనాడు నీళ్లున్నా కరెంటు లేక నీళ్లు అందక పంటలు ఎండిపోయేటివి. కరెంటు ఎప్పుడత్తదో తెల్వక మోరంచ దగ్గర్నే పండుకునేటోళ్లు. మా ఆయన రాజిరెడ్డి కూడా అట్లనే ఎప్పటికీ పొలం కాన్నే ఉండేటోడు.



2001లో పొలం కాడికి పోయిండు. పొలానికి నీళ్లు పెట్టి వస్తానని పోయి మళ్ల రాలేదు. అటుగా వెళ్లిన నీరటి ఇంటికి వచ్చి రాజిరెడ్డి చనిపోయిండు అని చెప్పిండు. మోటరు పెట్టంగ వైరు తాకి నీళ్లలోకి పడిపోయిండు. అప్పుడు నాకు ఇద్దరు కొడుకులు ఒక బిడ్డ. భర్త పోయిన దగ్గర నుంచి పిల్లలను నేనే సాది పెండ్లి చేసిన. ఇప్పుడు కేసీఆర్ సారు పుణ్యామా అని కరెంటు కోత లేదు.

- కొంరెడ్డి స్వరాజ్యలక్ష్మి, గొర్లవీడు, జయశంకర్ జిల్లా

# నిస్వార్థంగా సేవచేస్తా..

- సీతక్కలా కాంట్రాక్టులు, కమీషన్లు లేవు
- అక్కున చేర్చుకుని గెలిపిస్తే అభివృద్ధి చేసిచూపిస్తా
- పగటి వేషగాళ్ల ఆరు గ్యారెంటీలను నమ్మొద్దు
- ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- కన్నాయిగూడెం మండలంలో విస్తృత ప్రచారం

12



లక్ష్మీపురంలో మహిళలను ఆత్మీయంగా పలుకరిస్తున్న నాగజ్యోతి, పక్కన బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

# ఓటమి భయంతోనే దాడులు

- కయ్యానికి కాలు దువ్వుతున్న కాంగ్రెస్ నాయకులు
- బట్ట కాల్చి మీదేసే యత్నాలు
- అధికారులకు తప్పుడు ఫిర్యాదులు
- తనిఖీల్లో ఏం లేకపోవడంతో బీఆర్ఎస్ నాయకులతో గొడవలు
- రెచ్చగొట్టి చిచ్చుపెట్టే కుట్రలకు తెర
- ఇరు పార్టీల నాయకులకు కౌన్సెలింగ్ ఇచ్చిన డీఎస్పీ

2

# తలెత్తుకునేలా ఆసరా

- కాంగ్రెస్ పాలనలో తల దించుకునేలా పింఛన్లు
- ఇప్పుడు ఆ పార్టీ పాలిత రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- రూ.500 పింఛన్ రూ.4 వేలైంది
- రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి
- భూపాలపల్లిలో దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం
- బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని తీర్మానం

10లో

తెలంగాణలో దివ్యాంగులకు అండగా బీఆర్ఎస్

రూ. 4వేలు ఇస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే..



దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర, పక్కన రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవారెడ్డి, ఎమ్మెల్సీ సారయ్య